వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఉపాధి కల్పనకు పరిశ్రమల ఏర్పాటు

### - చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి వేంపల్లె వాసులు

వేంపల్లె, మార్చి 24, ప్రభాతవార్త :
టీడీపీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వేంపల్లె ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు.








## రైల్వే కోడూరు జనసేన అభ్యర్థిగా డాక్టర్ భాస్కర్ రావు

# రాజంపేటలో సం'కుల' సమరం

## రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా కిరణ్‌కుమార్ రెడ్డి
## రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థిపై బాబు మల్లగుల్లాలు
## పరిశీలనలో రాజంపేటకు సుగవాసి బాలసుబ్రమణ్యం





రాజంపేట అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త:
రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిపై ప్రతిష్టంబన తొలగింది. పొత్తులో భాగంగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీకి కేటాయించారు. భారతీయ జనతాపార్టీ పార్లమెంటరీ బోర్డులో చర్చించిన తరువాత మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. కిరణ్‌కుమార్ రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా బరిలోకి నిలపడంపై సుదీర్ఘ చర్చల తర్వాత, టిడిపి అధినేత,బీజేపి ఉన్నతస్థాయి నేతలతో చర్చల తరువాత కిరణకుమార్ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు అయింది. చివరివరకు సస్పెన్స్ త్రిల్లర్ గా మారిన రాజంపేట పార్లమెంటరి కేటాయింపు ఎట్టకేలకు బీజేపీకే దక్కింది. మాజీ ముఖ్యమంత్రిగాగతంలో వాయల్పాడు శాసనసభ్యునిగా సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన కిరణ్‌కుమార్ రెడ్డిని రంగంలోకి దించేందుకు బీజేపీ అధినాయకత్వం ఒక ప్రణాళికతో సర్వేలో చేయించిన తర్వాతే ఈ నిర్ణయంతీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సీటును ఎలాగైన కాపాడుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శనివారం అర్ధరాత్రి వరకు చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు. బీజేపీ అధిష్టానం ప్రతిపాదనలకు ఒకే చెప్పాల్సిన పరిస్థితి అనివార్యమైంది. శనివారం విజయవాడలో జరిగిన పార్టీ వర్క్‌షాప్‌కు సుగవాసి బాలసుబ్రమణ్యం వెల్లినప్పుడు కూడ చంద్రబాబు సీటుపై నమ్మకంగానే ఉన్నారు. అంతకుముందు రెండురోజుల క్రితం కూడ ధీమాగానే ఉన్నారు. అయితే విజయనగరం కంటే బీజేపికి అన్ని విధాల రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గమే అనుకూలంగా ఉంటుందని ఆ పార్టీ భావించినట్లు సమాచారం. గత రికార్డు కూడబీజేపీకి బాగుండటం, ధీటైన అభ్యర్థిగా కిరణ్‌కుమార్ రెడ్డిని బీజేపీ అధినాయకత్వం భావిస్తోంది. ఎందుకంటే 2014 ఎన్నికల్లో ప్రస్తుత ఎంపీ మిధున్ రెడ్డిపై పోటీ చేసిన బీజేపి ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరికి4,26,990 ఓట్లు లభించాయి. పొత్తులో భాగంగా టిడిపి రాజంపేట సీటును బీజేపికి కేటాయించింది. చివరి నిమిషంలో ఈ సీటు కేటాయించిన పురంధరేశ్వరి ఊహించని విధంగా పోటీ ఇచ్చింది. నాడు 1,74,762ఓట్లతేడాతో పురందరేశ్వరిపై మిధున్ రెడ్డి గెలుపొందాడు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పాత చిత్తూరు జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాలే నిర్ణయాత్మక శక్తిగా ఉన్నాయి. దీనికి తోడు ఆ జిల్లాకు చెందిన వారే కావడంతో హోరాహోరి పోరు తప్పదనిపిస్తోంది. అటు పీలేరు, తంబళ్లపల్లె, పుంగనూరులో కిరణ్‌కుమార్ రెడ్డికి తన తండ్రి తిమ్మారెడ్డి కాలం నుంచి ఉన్న సుదీర్ఘ పరిచయాలను ఈ ఎన్నికల్లో తనకు అనుకూలంగా మార్చుకొని పోరుసాగిస్తారని తెలుస్తోంది. ప్రధానంగా బీజేపీ అధినాయకత్వం కూడ ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు ఉండటం వల్ల ఈ సామాజిక వర్గం ఓట్ల చీలిక జరిగే అవకాశం ఉంది. ఈసామాజికవర్గం ఓట్లే క్రియాశీలకంగా మారాయి. అయితే కిరణకుమార్ రెడ్డి మాజీ ముఖ్య మంత్రిగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు అనుసరించే వ్యూహంపై అటు బీజేపిలోనూ ఇటుటీడీపీలోనూ ఆసక్తికరంగా మారింది. కాంగ్రేస్ హయాంలో ముఖ్యమంత్రిగా పీలేరు, తంబళ్లపల్లె, మదనపల్లె ప్రాంతాల అభివృద్ధికి కిరణ్‌కుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారు. అభివృద్ధి సారధిగా నిలిచారు. అలాగే కిరణ్‌కుమార్ రెడ్డిఅభ్యర్థిగా ఖరారు అయిన నేపధ్యంలో రాయచోటిలో టికెట్ రాక వేచిచూసే ధోరణిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి కూడ కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపుకోసం ముమ్మరంగా కృషి చేసే అవకాశం ఉంది. ఈ రెండు కుటుంబాల మధ్య నాలుగుదశాబ్దాలబంధుత్వం రాజకీయసంబంధాలు బలంగా ఉన్నాయి. ఇకపోతే రాజంపేటలో కూడ చెంగల్‌రాయుడుతోకిరణ్‌కుమార్‌రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. కిరణ్ హయాంలో రైల్వేకోడూరు నియోజకవర్గఅభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కూడ మంజూరు చేశారు. అదేవిధంగా రాజంపేటలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డితో కూడ కిరణ్‌కుమార్ రెడ్డికిసన్నిహితసంబంధాలు ఉన్నాయి. ఇక రాయచోటిలో రాంప్రసాద్ రెడ్డి కుటుంబంతోపాటు మాజీ ఎంపీ పాలకొండ్రాయుడుతో కూడ మంచి సంబంధాలే ఉన్నాయి. కాదంటే టిడిపిఅభ్యర్థిగా ప్రచారం కూడ చేసిన పాలకొండ్రాయుడుతనయుడు సుగవాసి బాలసుబ్రమణ్యంకు తెలుగుదేశం పార్టీ అధినేత ప్రత్యామ్నాయం గాఏమి చేస్తారన్నది సర్వత్రా చర్చనీయాంశం అయింది. అయితే పాత రాయచోటి, లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గాలు ఉన్నప్పుడు ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న సుండుపల్లె, వీరబల్లె మండలాలపై సుగవాసికుటుంబానికి పట్టు ఉంది. ఈ నేపధ్యంలో రాజంపేట అసెంబ్లీకి బాలసుబ్రమణ్యం అభ్యర్థిత్వం పరిశీలనలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇంకా రాజంపేట అసెంబ్లీ స్థానానికి అభ్యర్థుల ఖరారు జరగలేదు. రాజంపేట టికెట్ కోసం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చెంగల్‌రాయుడు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పోలి సుబ్బారెడ్డిలు ముమ్మరంగాప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలోబాలసుబ్రమణ్యంకు అవకాశం కల్పించే విశయంలో చంద్రబాబు నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.




## వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలు
## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 24, ప్రభాతవార్త:
రాష్ట్రంలో జరగబోవు సార్వత్రికఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్‌పరిధిలోని 32వ వార్డులో కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించినఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేరాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరియు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీ రాణి,వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి, వైసీసీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపీ ఏమెంబర్‌కాకర్ల నాగేశా రెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీనాయకులు పాతకోట బలరామిరెడ్డి,రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆప్పులు ఎక్కువ కావడంతోనే
## ఆత్మహత్య: డిఎస్పీ షరీఫ్


2లో

## మేమంతా సిద్ధం
## బస్సు యాత్ర ఏర్పాట్ల పరిశీలన


2లో

## కోడ్ ఉల్లంఘనపై కొరడా..!!

మొత్తం ఫిర్యాదులు : 194 పరిష్కరించిన మొత్తం ఫిర్యాదులు : 193 4లో




## సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య పై
# విచారణకు నేడు టిడిపి కమిటీ రాక

### లక్ష్మీ ప్రసన్న తో మాట్లాడిన చంద్రబాబు
### అశ్రునయనాలతో సుబ్బారావు కుటుంబానికి అంత్యక్రియలు
### కొత్త మాధవరంలో టిడిపి ,బిజెపి, జనసేన నేతల పర్యటన



రాజంపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త
వైకాపా నేతల భూదాహం, రెవెన్యూ అధికారుల అవినీతి కారణంగా ఆత్మహత్యకు ఒక పాల్పడిన బాల సుబ్బారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. ఆత్మహత్యలకు పరిస్థితులను తెలుసుకునేందుకు టీడీపీ తరఫున కమిటీ సోమవారం రానుంది. చంద్రబాబు ఆదేశాలతో ఆదివారం కొత్త మాధవరం గ్రామంలో టిడిపి నేతలు పర్యటించారు. సుబ్బారావు కుమార్తె లక్ష్మి ప్రసన్నతో మాట్లాడారు. ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు , అసెంబ్లీ ఇంచార్జ్ చంగల్ రాయుడు , జనసేన సమన్వయకర్త దినేష్ , బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ పోతుకుంట రమేష్ నాయుడు లు గ్రామంలో పర్యటించారు. సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులను విచారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవైసీపీ అరాచకాలు,భూకబ్జాలతో ఒక నిరుపేద కుటుంబాన్ని బలి తీసుకున్నారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా మృతుడు పాల సుబ్బారావు మృతిపై అనుమానాలు ఉన్నాయని,వైసిపి నాయకులు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని పోలీసులను నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. వైసిపి నాయకులు గతంలోనే కట్టా శ్రావణి పేరుతో 2017 లోనే వారికి ఖాతాలో ఆన్లైన్ అయిందని అవాస్తవాలు చెబుతున్నారని,కానీ కట్టా శ్రావణి పేరుతో ఆన్లైన్ చేస్తే 2018 నుండి పీఎం కిసాన్ యోజన పథకం కింద 2020 సంవత్సరం వరకు పాల సుబ్బారావు పేరుతో కేంద్రపథకంలో నుంచి నిధులు ఎలా మంజూరయ్యాయో సమాధానం చెప్పాలని వైసిపి నాయకులను ప్రశ్నించారు. చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులైన రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలనికొరారు. లక్ష్మీప్రసన్న జీవితంలో స్థిరపడే వరకు తెలుగుదేశం 4లో



## భారతి సిమెంట్ పరిశ్రమలో భద్రతా వారోత్సవాలు



కమలాపురం, మార్చి 24, ప్రభాతవార్త: 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు భారతి సిమెంటు కర్మాగారంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.కృష్ణమూర్తి( డిప్యూటీచీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్) పాల్గొన్నారు. మొదటగా భద్రతా పతకాన్ని ఎగురవేసి, కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భద్రత కంటే ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్యంగా ఉంటే భద్రతగా పని చేయగలరన్నారు. ఈ కార్యక్రమంలో పీపీఈ స్టాళ్లను ప్రారంభించి భద్రతా పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం జగదీశ్వర్‌రెడ్డి, హెచ్ఆర్ హెడ్ గోపాల్‌రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రషాన్ని మాఫియాగా మార్చిన జగన్‌రెడ్డి - తులసిరెడ్డి..



కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మట్టి, ఇసుక, మద్యం,మైనింగ్, ఎర్రచందనం, గంజాయి, డ్రగ్స్ మాఫియాగామార్చారని తులసిరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి కడప జిల్లా పర్యటనను 25వ తేదీకి బదులు 28వ తేదీకి మార్చడం జరిగిందన్నారు. అమీన్ ఫంక్షన్ ప్యాలెస్‌లో సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొంటారన్నారు. వైకాపా పాలకులు, నాయకుల భూ దాహానికి సామాన్య ప్రజలు బలైపోతున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకిని గెలిపించి ఏపీని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పూర్వకంగా కృపా కాలనీలో మట్టల ఆదివారం- పాస్టర్ మహేష్



కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త: కడప నగర శివార్లలోని కృపా కాలనీలోని న్యూ నేటీవ్ కృపా ప్రార్థనా మందిరంలో పాస్టర్ మహేష్, సిస్టర్ శాంతమ్మ ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని ప్రజలు క్షేమార్థం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ లోకంలో జన్మించి ప్రభువు దైవ మానవుడిగా వచ్చారని ప్రజలందరూ సంతోషం, సమాధానంతో జీవ వాక్యాన్ని పట్టుకొని ఆధ్యాత్మిక జీవితం అవలంభించాలని బోధించారు. ప్రజలందరూ ప్రభువు చల్లని దీవెనలు పొందుకోవాలని, విజయానికి నిదర్శనంగా కృపా కాలనీ చర్చి ఆవరణంలో ఖర్జూరపు మట్టలు పట్టుకొని ప్రభువుకు మహిమ కలుగును కాక అని కీర్తనలు పాడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు రవితేజ, అగస్టీన్, రవి, సుధాకర్, శాంతిరాజు, నరసయ్య, రోజా, లీలావతి, సుగుణమ్మ, పార్వతమ్మ అనేక మంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం పండగను నిర్వహించారు.

## గుడ్‌ఫ్రైడే వారం పవిత్ర వారం- రెవ ఫా.గుడిమె దేవసహాయం



కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త: క్రైస్తవులకు అత్యంత పవిత్ర వారం గుడ్‌ఫ్రైడే వారం అని సెయింట్ జాన్ చర్చి మాసాపేట విచారణ గురువులు రెవ ఫాదర్ గుడిమె దేవ సహాయం తెలిపారు. మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని మాసాపేట చర్చి నందు ఘనంగా మట్టల ఆదివారం పండగను నిర్వహించామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శుభ శుక్రవారం అంతయు పవిత్ర వారమని అందులోని మొదటి రోజు ఆదివారం మట్టల ఆదివారంగా తెలిపారు. శుభ శుక్రవారం లోక రక్షకుడైన ఏసుక్రీతస్తు నీ కోసం సిలువలో ప్రాణాన్ని ధారపోసిన 14 ఘట్టాలను సిలువ మార్గం, సిలువపై క్రీస్తు ప్రభువు పలికిన ఏడు మాటలు, అటు తరువాత సిలువ పాటలు చరిత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. పవిత్ర శనివారం అర్ధరాత్రి దివ్య బలి పూజ, వచ్చే ఆదివారం క్రీస్తు ప్రభువు పునరుత్థాన మహోత్సవం పండగను ఘనంగా కొనియాడపడుతుందని నగరంలోని క్రైస్తవ విశ్వాసులు పవిత్ర వారంలో జరుగు అన్ని కార్యక్రమాలలో విరివిగా పాల్గొని క్రీస్తు ప్రభువు పునరుత్థాన దీవెనలు పొందాలని ఆయన ఆహ్వానించారు.

## తెదేపాలో పలువురు చేరిక



కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త: కడప నియోజకవర్గంలో టీడీపీలోకి భారీ చేరికలు కడప నగరంలోని రవీంద్రనగర్‌లో బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో తెదేపాలోకి భారీగా చేరిన ప్రజలు వారికి కండువా కప్పి పార్టీలోకి పొలిట్ బ్యూరో సభ్యులు మరియు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్‌రెడ్డి, మాధవిరెడ్డిలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు అలియాస్ నబీకోట శ్రీనివాసులు తదితర నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ట్రైన్ కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఫోటో:రైల్వేకోడూరు,అర్బన్,మార్చి 24,ప్రభాతవార్త: రైల్వేకోడూరు లోనికే బుడుగుంటుపల్లి పెయే పాత గేటు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు.గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసు వారు చెప్తున్నారు రాత్రి 3,4 గంటల సమయంలో యాక్సిడెంట్ జరిగినట్టు పోలీస్ వారు అంటున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రాత్రిలో ట్రాక్ దాటుతుండగా పడ్డాడా లేక ట్రైన్ నుంచి జారి పడ్డాడా వివరాలు తెలియాల్సి ఉంది.శవం పూర్తిగా గుర్తు పట్టనంతగా ఉండడంతో స్థానికులు,పోలీసు వారు ఎవరూ గుర్తుపట్టడం లేదు.

## వాటర్‌ప్లాంట్ మరమ్మత్తుచేయక మంచినీటికితప్పనితిప్పలు



పెద్దమండ్యం మార్చి 24 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంపినిధులతో ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్ పైపుపగిలి మరమ్మత్తుకు గురైఇప్పటికి నెలరోజులు కావస్తున్నా స్థానిక సర్పంచ్‌బాషాకనీసంపైపునుమార్చలేనిదౌర్భాగ్యపుస్థితిలోఉన్నాడని ప్రజ లుఆవేదనవ్యక్తంచేస్తున్నారు.రోజుకు మండలంలోనిచుట్టు ప్రక్కల14 గ్రామాలప్రజలు ఉదయం. సాయంత్రం వేళల్లో 500క్యాన్లు పట్టి కళ్ళిత్రాగేవారు.నీరుపుష్కలంగాఉన్నా పైపుమర్మత్తుకు నెలరోజులుగా పట్టించుకోలేదని గ్రామప్రజలు సర్పంచ్‌పై దుమ్మెత్తిపోసు _న్నారు. గత్యంతరంలేకప్రైవేట్ వాటర్‌ప్లాంట్‌లల్లో నీటినికొనుగోలుచేసి త్రాగాల్సిన పరిస్థితినెలకొందని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఎండలువిపరీతమైమంచి నీటిక ికటకటలాడుతున్న తరుణంలో సర్పంచ్ పట్టించుకోకపోవడంవిడ్డూరం గాఉందివాటంప్లాంట్ పైపునుమరమ్మత్తుచేసి మంచినీటిదాహర్తిని తీర్చాలని ప్రజలు మండలఅధికారులను కోరుతున్నారు.

## బంజారా సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా హోలీ..



కడప కార్పొరేషన్, మార్చి 24, ప్రభాతవార్త: బంజారా సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా హోలీని నిర్వహించారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట స్వామి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం కడప నగరంలో గిరిజన భవన్‌లో హోలీ జరిగింది. దాదాపు 700 మంది బంజారాలు సాంప్రదాయ పద్ధతిలో కట్టెలు వెలిగించి నవదాన్యాలతో రకరకాల వంటకాలు చేశారు. కుంకుమ రంగుతో, ఆట పాటలతో బంజారా సాంప్రదాయంగా ఆడారు. బంజారా డ్రెస్సులతో ఆనందంగా గడిపారు. రుచికరమైన విందు ఆలకించారు. రంగులు చల్లుకొని ఆనందంతో గడిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆనంద్ నాయక్, ఠాగూర్ నాయక్, డా.శివా నాయక్, వేణుగోపాల్ నాయక్, కృష్ణ నాయక్,శ్రీనివాస్ నాయక్, బీడీ నాయక్, జగన్ నాయక్, సావిత్రి భాయ్, శకుంతల భాయ్ పాల్గొన్నారు.

## మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఏర్పాట్ల పరిశీలన



వేంపల్లె, మార్చి 24, ప్రభాతవార్త :

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 27న ఇడుపులపాయ నుండి మేమంతా సిద్ధం బస్సుయాత్ర ప్రారంభించనున్న దృష్ట్యా ఏర్పాట్లను వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఆదివారం పరిశీలించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కడప మేయరు సురేష్‌బాబు, వైఎస్ఆర్‌సీపీ ప్రోగ్రాం ఆర్గనైజరు తలశిల రఘురాం, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు అప్పిరెడ్డి, తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ వేంపల్లె మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, సర్పంచి రామాంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన తులసిరెడ్డి

ఒంటిమిట్టమార్చి24ప్రభాతవార్త:

వైకాపా నాయకులు భూదాహానికి రెవిన్యూ ఆదికారులు చేతి వాటానికి గురై ఆత్మహత్య చేసు కున్న చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబ సభ్యులను ఆదివారంరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయ కుడు తులసిరెడ్డి పరామర్శించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లడుతూఆత్మహత్యకు కారకులై న వారిని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశార ు.వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన తెలిపారు.సిఐ పురుసోత్తంరాజు, తహసి ల్దార్ లతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు.ఈ కార్యక్రమంలోరాజంపేట కాంగ్రెస్ నాయకుడు సోమిశెట్టి మనోహర్‌బాబు,చంద్రశేఖర్, ధృవకుమార్‌రెడ్డి, ఆమర్, సుబ్బరాయుడు,రాజా, వినయ్,నజీర్, తదితరులుపాల్గొన్నరు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అదనంగా మూడు కొత్త పథకాలు

### - ఏపీసీసీ మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి

కడప, మార్చి 24, ప్రభాతవార్త బ్యూరో :

మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని, ప్రస్తుతం ఉన్న పథకాలతో పాటు మరో మూడు కొత్త పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. కడపలోని 46వ డివిజన్‌లో పీస్ స్కూల్ అధినేత, అంతర్జాతీయ అవార్డు గ్రహీత సయ్యద్‌గౌస్‌పీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న పథకాలతో పాటు వంటగ్యాస్ సిలిండరు రూ.500కే ఇస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5వేలు, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళ ఖాతాలో ఏడాదికి రూ.లక్ష అకౌంట్‌లో జమ చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ దివంగత వైఎస్ఆర్ కుమార్తె అన్నారు. ఆయనను దృష్టిలో ఉంచుకుని అందరు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, పీసీసీ ఉపాధ్యక్షులు నజీర్ అహమ్మద్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, పీసీసీ మైనర్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, పీసీసీ డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూలనజీర్‌అహమ్మద్, మూలం రెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, ఉత్తన్న, అమర్, తదితరులు పాల్గొన్నారు.




## అదుపు తప్పి బైకు కిందపడి వ్యక్తి మృతి



ఓబులవారిపల్లె, మార్చి 24, ప్రభాతవార్త: రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం మంగంపేట హైవే రోడ్డు పక్కన ఆదివారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి ముళ్ల పొదల్లో పడడంతో రైల్వేకోడూరు సత్రం గ్రామానికి చెందిన కవులూరి నాగేశ్వర్‌రెడ్డి(38) మృతి చెందినట్లు ఓబులవారిపల్లి ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. ఘటనా స్థలానికి తన సిబ్బందితో వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు అంగరంగ వైభవంగా జరగనున్న మల్లూరమబ్మ జాతర



చిన్నమండెం, మార్చి 24(ప్రభాతవార్త):

మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలోని మాండవ్యానది ఒడ్డున వెలసిన మహిమాన్వితురాలు శ్రీశ్రీశ్రీ మల్లూరమ్మ తల్లి జాతర మహోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా అమ్మవారిని ఆదివారం రాత్రి పుట్టిన ఇల్లు అయిన తిమ్మారెడ్డిగారిపల్లె నుండి మల్లూరమ్మను పల్లకీలో ఊరేగిస్తూ అత్యంత భక్తితో పూజలు చేస్తూ గ్రామస్తులు అమ్మవారిని ఆలయంలో కొలువు తీర్చారు. ఈ సందర్భంగాపలుసాంస్కృతికకార్యక్రమాలనునిర్వాహకులు నిర్వహించను న్నారు.ఈజాతరకు వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం పగలు జాతర జరగనుంది

## నేడు పాలేటమ్మకు బోనాలు

చిన్నమండెం, మార్చి 24(ప్రభాతవార్త):

మండలంలోని కేశాపురం గ్రామం దేవలంపేటలో మాండవ్యానది ఒడ్డున వెలసిన మహిమాన్వితురాలు పాలేట మ్మకునేడుబోనాలుపట్టనున్నట్లు ఆలయ పూజారులుతెలిపారు.ఆలయం అన్నమ య్య జిల్లాలోని పీలేరు, రాయచోటి నియోజకవర్గ సరిహద్దుల్లో ఉండటంతో పాటు అమ్మవారి పుట్టినిల్లు పీలేరు నియోజకవర్గం గొల్లపల్లె కావడం గర్భగుడి పీలేరు నియోజకవర్గంలో మిఇలిన ఆలయం రాయచోటి నియోజకవర్గంలో ఉండటం ఇక్కడ విశిష్టత. ఈ సందర్భంగా అమ్మవారిని సోమవారం రాత్రి గొల్లపల్లె నుండి మెరవణిగా తీసుకొచ్చి దేవలంపేట కేశాపురం కస్పాలలో బాణసంచాలు, చెక్కభజనలు, పిల్లనగ్రోవిలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగిస్తూ వచ్చి భక్తులు బోనాలు పట్టి జంతుబలులు ఇస్తారు. ఉదయం అమ్మవారినా లయంలో కొలువు తీరుస్తారు. అప్పటి నుండి జాతర కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. బుధవారం రాత్రి తిరుణాల జరగనుంది.

## ఘనంగా కనక రుద్రమ్మ తిరుణాల

మండల పరిధిలోని పి వి జి పల్లె రామసముద్రం పంచాయతీ పరిధిలోని దేవరకొండ గట్టు వద్ద ఆదివారం శ్రీ కనక రుద్రమ్మ అమ్మవారి తిరుణాల ఘనంగా నిర్వహించారు తెల్లవారుజామున శ్రీ కనక రుద్రమ్మ అమ్మవారి గుడికి రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణతో ప్రత్యేక అలంకరణ గావించి పూజా కార్యక్రమాలతో శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనాలను ప్రారంభించారు అనంతరం భక్తజన సందోహం చుట్టుపక్కల నుంచి కాక వేలాదిగా తరలివచ్చి కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు

## ఇఫ్తార్ పుణ్యకార్యం

### - చిన్నమండెంలో మైనార్టీ నాయకుడు జహీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



చిన్నమండెం, మార్చి 24(ప్రభాతవార్త):

ఇఫ్తార్ పుణ్యకార్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నమండెంలోవైకాపామైనార్టీ నాయకుడు జహీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మైనార్టీ నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బాబురెడ్డి, వైస్ ఎంపీపీ ఏజాస్‌ఆలీఖాన్, సర్పంచ్ నజీర్ అహ్మద్; మాజీ సర్పంచ్ సలీం, వండాడి సర్పంచ్ ముసల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీలు రమేష్, వెంకటప్పనాయుడు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, గౌస్‌సాబ్, యేహియాఖాన్, బురాన్‌ఖాన్, సాదిక్, అజ్రూ, జేబుఖాన్, సిబకతుల్లాఖాన్, సజాద్, గీసూ, సైఫ్‌ఆలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ కుటుంబం ద్వారానే ఆర్యవైశ్యులు అభివృది

పులివెందుల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :

ఆర్యవైశ్యుల అభివృద్ధి వైఎస్ కుటుంబం ద్వారానే సాధ్యమైందని పులివెందుల మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలరు గంగాలక్ష్మి అన్నారు. పులివెందులలో ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పులివెందులలో 150 ఆర్యవైశ్య కుటుంబాలకు ఇళ్లు ఇచ్చి వాసవికాలనీ నిర్మాణం దివంగత వైఎస్ఆర్ హయాంలో జరిగిందన్నారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి అవకాశాలు కల్పించలేదని టీడీపీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ హయాంలోను, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోను అన్నివిధాలా సహాయ సహకారాలు ఆర్యవైశ్యులకు అందుతున్నాయన్నారు. టీటీడీ బోర్డు మెంబరుగా ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించారని, గండి పాలకమండలి లోను, రాష్ట్రంలో పలు చోట్ల ఎమ్మెల్యే లుగా ఆర్యవైశ్యులకు అవకాశాలు దక్కాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అనుబంధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## విందులో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి గ్రామీణ, మార్చి 24, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలోని దిగువ అబ్బవరం గ్రామం నక్కవాండ్లపల్లిలో గంగమ్మ జాతర సందర్భంగా ఇచ్చిన విందులో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటినియోజకవర్గతెదేపాసీనియర్ నాయకు లు సుగవాసి ప్రసాద్‌బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బొమ్మరిల్లు జ్యూస్ ప్రారంభోత్సవంలో బేపారి మహమ్మద్ ఖాన్

రాయచోటి గ్రామీణ, మార్చి 24, ప్రభాతవార్త:



నాణ్యతతో పాటు రుచికరమైన జ్యూస్‌లు అందించి వినియోగారులమన్ననలు పొందాలని అన్నమయ్య జిల్లా వైసీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మదనపల్లె రోడ్డు మార్గంలో కరెంటు కార్యాలయం వెనక దివాకర్‌రెడ్డి, కిశోర్ యాదవ్‌లు కలిసి బొమ్మరిల్లు జ్యూస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి అన్ని విధాలా అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని కొనియాడారు. అనంతరం జ్యూస్ వ్యాపారందినదినాభివృద్ధిచెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయుడు, ఎద్దుల నాగరాజా, మస్తాన్, ఫైనాన్స్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల కోసం పోలీసుల కవాతు

కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త: రాబోయేఎన్నికలనేపథ్యంలో జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పట్టణంలోని రాజీవ్ సర్కిల్, ఎర్రన్న కొట్టాలు,భగత్‌సింగ్‌కాలనీ, ఆచార్ల కాలనీ మరియు మార్కెట్‌ఏరియాప్రాంతాల్లోకేంద్రపోలీసు బలగాల తో 3వ పట్టణ పోలీసులు కవాతు నిర్వహించారు.

## అప్పులు ఎక్కువ కావడంతోనే ఆత్మహత్య: డిఎస్పీ షరీఫ్

ఒంటిమిట్ట మారి చ24ప్రభాతవార్త: మండలంలోని కోత్తమాదవరం కు చెందిన సుబ్బారావు అప్పులుఎక్కువ కావడంతోనె ఆత్మహత ్యకు పాల్పడినట్లుప్రామిక విచారణలో తెలిసినట్లు డిఎస్పీ షరీఫ్ తెలిపారు. ఆదివారం ఆయన స్థాని క సిఐ కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్బారావు కుటుంబసభ్యులు ఆత్మహత్య చేసుకోవడం చాల బాదాకరం,ఈనెల 22 వతేదీన రాత్రి ఆనగా 23 వతేదీతెల్లవారుజామున ఈ సంఘటనజరిగింది. వీరు ముందుగా విషం తీసుకున్నట్లు విచారణలో తెలిసింది. ఇది మత్తు ఇచ్చిందా, ఇది విషమా తెలియాల్సి వుంది. బార్యను, కూతురి చంపి, సుబ్బారావు తెల్లవారుజామున సైకిల్‌పై వెళ్లి రైలు కింద పడ్డాడు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ కింద పడ్డాడు . రైలు గార్డు ఈ విషయాని పోలీసులకు తెలిపారు. సూసైడ్ నోట్‌లో తెలిపిన పోలం ప్రభుత్వం పోలంగా వుంది. సుబ్బారావు కేవలం ఆన్‌లైన్‌లో తన పేరున భూమి వుందికానీ డాక్యుమెంట్‌లు లేవు. సుబ్బారావు కు క్రికెట్ బెట్టింగులు చేసే ఆలవాటు కూడా వున్నట్లు విచారణతో తెలిసింది. దీంతో అప్పులు ఆయ్యాయి. వీటిని తీర్చలేక తను చనిపోతే బార్య పిల్లలు ఇబ్బందులు పడుతారని వారిని చంపి తను చనిపోయినట్లువిచారణలో తెలిసింది. ఈ కేసుకు సంబందించి ఇంకా విచారణ చేస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ పురుషోత్తంరాజు, యస్ఐ మదుసూదన్‌రావు తదితరులుపాల్గోన్నరు.



## జాతీయ రహదారిలో చెదిరిపోయిన స్టాపెర్డ్ బోర్డులు

### - పొంచి ఉన్న ప్రమాదాలు





ఓబులవారిపల్లె, మార్చి 24, ప్రభాతవార్త:

కడప-చెన్నై ప్రధాన రహదారి హైవేలో గతంలో ప్రమాదాలు నివారించేందుకు ఓబులవారిపల్లి పోలీసులు రైల్వేకోడూరు పోలీసులు పుల్లంపేట మండలాల పోలీసులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైవే రోడ్డులో స్టాపెర్డ్ బోర్డులను నిర్మించారు. ఆ బోర్డులు టైర్లతో కూడిన రాళ్లు పెట్టి సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. అవి నానాటికి వాహనాల తాకిడికి చెదిరిపోవడంతో హైవేలో ప్రమాదాలు పొంచి ఉన్నాయని వాహనదా రులు ఆరోపిస్తున్నారు. ఇంత కాలం ప్రమాదాలు జగరకుండా ఉండేందుకు ఆ సూచిక బోర్డులు స్టాపెడ్ బోర్డులు ఎంతగానో ఉపయోగపడ్డాయని అభిప్రాయాలున్నాయి.ఇటీవలకాలంలో వాహనాలు గుద్దుకొని పోవడంతోనూ బోర్డులు అమర్చిన టైర్లు చెల్లాచెదురుగాపడడంతోమంగంపేట గోవిందమ్మ కుంట అగ్రహారం, పుల్లంపేట, రెడ్డిపల్లికట్ట బాల ుపల్లి శెట్టిగుంట తదితర ప్రాంతాల్లో ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న హైవేలో అర్చిన బోర్డులను పున: ప్రారంభించి రోడ్డు ప్రమాదాలు నివారించాల్సిన అవసరం సంబంధిత పోలీసులపై ఉందని ప్రజలు అంటున్నారు. అదే విధంగా బోర్డులు అమర్చితే కొంత వరకు రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని వాహనదారులు, మేధావులు పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

### - బంజారా సుగాలిల విశిష్ట పండుగ హోలీ - బంజారాలు అన్ని రంగాలలో ఐక్యతతో ముందుకెళ్దాం
### - ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జిల్లా అధ్యక్షులు అమ్మనాయక్

రాయచోటి, మార్చి 24, ప్రభాత వార్త :

బంజారాల సుగాలీల పండుగ హోలీ అని, జాతి ఐక్యత కోసం అందరం కలిసికట్టుగా పని చేసి ముందుకెళ్దామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మనాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ఫయాజ్ ఫంక్షన్ హాల్‌లో మొదటిసారిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహించారు.ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంబంజారాలు,సుగాలీలసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుం దన్నారుబంజారాలఆరాధ్యదైవంసేవలాల్, మారె మ్మ, హాథిరం భగవంతులను నిత్యం కొలుస్తూ వారి సన్మార్గంలో నడవాలన్నారు. ఆటపాటలతో అలరించిన బంజారా జానపద కళాకారుడు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ సంబరాలలో ప్రముఖ బంజారా కళాకారుడు భిక్షు నాయక్ వారి బృందం బంజారాల ఆటపాటలతో అందరిని ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రామ్మూర్తి నాయక్, లేబర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటి కమిషనర్ బాలు నాయక్, పిఆర్ఇఇ రామచంద్రనాయక్,ఎంపిడిఓశేఖర్ నాయక్, ఐఐఎస్ ధర్మనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లు నాయక్, ట్రెజరర్ నారాయణ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయక్, శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ ప్రతినిధులు ఎం. రామ్మూర్తి నాయక్, రెడ్డి నాయక్, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కోసువారిపల్లెలో జయచంద్రారెడ్డి గెలుపునకు సుడిగాలి పర్యటన



తంబళ్లపల్లె, మార్చి 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీలో ఆదివారం టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని కోసువారిపల్లె కస్బా, రెడ్డివారిపల్లి, నల్లతిమ్మిరెడ్డిగారిపల్లి, పెద్ద తిమ్మిరెడ్డిగారిపల్లి, చిన్నరెడ్డిగారిపల్లిలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి తెదేపా మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటా పంపిణీతో పాటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో వైకాపా పాలనలో అభివృద్ధి జరగకపోగా దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులు, భూ దోపిడీ, మైనింగ్, ఇసుక మాఫియా చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు తెదేపా నాయకులకు స్వాగతం పలకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్దమ్మ, బీఎంఆర్ (రెడ్డప్ప), కృష్ణమూర్తి, శివరాం, సోమశేఖర్, రవి, కృష్ణారెడ్డి, ఆనంద్, వెంకటరమణ, మదన, కృష్ణారెడ్డి, జనసేన నాయకులు, ముత్తభరత్, వెంకట రమణారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విపశ్యన ధ్యాన మందిరం మానసిక ప్రశాంతతను అందిస్తుంది

### - ధ్యాన మందిరాన్ని పరిశీలించిన వైఎస్ సునీత, రాజశేఖర్‌రెడ్డి



పులివెందుల, మార్చి 24, ప్రభాతవార్త ః పులివెందుల పట్టణంలోని న్యాక్ భవనం సమీపంలో నూతనంగా 20 ఎకరాల స్థలంలో ఏర్పాటుచేసినవిపశ్యన ధ్యానమందిరం ఎంతో మానసిక ప్రశాంతతను అందిస్తుందని మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు. ఈ కేంద్రాన్ని ఆదివారం వారు పరిశీలించారు. అనంతరం అక్కడ విలేకర్లతో మాట్లాడుతూ నా తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి చనిపోయిన తరువాత ఈ స్థలంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనుకున్నామని, కానీ కొన్ని కారణాల వలన ఆగిపోవాల్సి వచ్చిందన్నారు. మా కుటుంబ సభ్యులమంతా గతంలోనే ధ్యానమందిరం వెళ్లి అక్కడ తరగతుల్లో కూడా పాల్గొన్నామని, పులివెందులలో కూడా దీనిని ఏర్పాటు చేయాలని ఆలోచన వచ్చిన వెంటనే సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ఇక్కడ ఏర్పాటు చేయించామన్నారు. పులివెందుల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో శిక్షణ పొందాలనుకునే వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పది రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. గురువులు నందకిషోర్, మస్తాన్‌లు మాట్లాడుతూ దేశంలో విపవ్యన ధ్యాన మందిరాలు చాలా ఉన్నాయన్నారు. రాయలసీమలో మొదటగా పులివెందులలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 200మందికి పైగా ఇక్కడ శిక్షణ తీసుకున్నారన్నారు. ప్రస్తుతం పెద్దవారికే శిక్షణ ఇస్తున్నామని, అయితే ఏప్రిల్ 1 నుండి 15ఏళ్ల నుండి 19ఏళ్ల వరకు వయసున్న విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. యోగా, ధ్యానం చేయడం వలన విద్యార్థి జీవితంలో వ్యక్తిత్వ నిర్మాణం చాలా ముఖ్యమైనదన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## రైతులను బలిగొన్న అధికారులను

### తక్షణం ఉద్యోగాల నుండి తొలగించాలి - రైతు సంఘం డిమాండ్




రాయచోటి, మార్చి 24, ప్రభాత వార్త : కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామంలో రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాల వల్ల నిండు రైతు కుటుంబం బలికి కారకులైన అధికారులను ఉద్యోగాల నుండి తక్షణం తొలగించాలని, లేకపోతే అన్నమయ్య జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని ఏపి రైతు సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి రంగారెడ్డి, శ్రీకృష్ణదేవరాయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు అధికారులను ప్రలోభాలకు లొంగదీసుకుని రైతుల విలువైన భూములను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేశారని ఆరోపించారు.

## 10వ తరగతి మూల్యాంకన సమస్యలు పరిష్కరించాలి - అపస్



రాయచోటి, మార్చి 24, ప్రభాత వార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సి స్పాట్ వేల్యూషన్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘ కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జూనియర్ కళాశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ క్రానిక్, డయాలసిస్‌తో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను ఎస్ఎస్‌సి స్పాట్ వ్యాలున్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలానే చంటి బిడ్డ తల్లులకు, ఓపెన్ హార్ట్ సర్జరీ, గుండె వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఆర్. రామాంజనేయరెడ్డి, అపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పరుశురాం, ఆంజినేయులు, జిల్లా కోశాధికారి శివశంకర్, రాజంపేట డివిజనల్ కార్యదర్శి గోవిందమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు రామేశ్వర్, వెంకటేశ్వర్లు, కె. నరసింహులు, నాగులయ్య, మల్లయ్య, కవిత, జిల్లా కార్యవర్గ సభ్యులు కెపి గంగన్న తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గంగమ్మ జాతర

దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులో ఆదివారం వైభవంగా గంగమ్మ, మాతమ్మ జారతలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిలో పండుగా వాతావరణం నెలకొంది. ఉదయాన్నే గ్రామస్థులు పెద్దఎత్తున గంగమ్మ దేవాలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు. అలాగే నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. జాతర ఉత్సవాల్లో మైదుకూరు శాసనసభ్యుడు ఎస్. రఘురామిరెడ్డి, మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌లు పాల్గొని గంగమ్మ, మాతమ్మ తల్లుకు పూజలు నిర్వహించారు.

## నేటి నుంచి శ్రీ జమాల్ వల్లి ఉరుసు ఉత్సవాలు



దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని కృష్ణంపల్లెలో వెలసి ఉన్న శ్రీ జమాల్ వల్లి ఉరుసు ఉత్సవాలు సోమ, మంగళవారాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్నో మహిమలు గల జమాల్‌వలి స్వామిఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా 25వ తేదిన గంధము, 26న ఉరుసు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 26వ తేది ఉరుసు సంధబ్బంగా ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని ఈ పోటీలలోగెలుపొందిన వాటికి వరుసగా 30వేలు, 20వేలు, 15వేలు, 10వేలు బహుమతిగా ఇస్తామన్నారు. అలాగే కృష్ణపంల్లె గ్రామస్థులచే సత్యహరిశ్చంద్ర నాటకం, కోలాంటి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలలో అందరు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## 11లీటర్లు మద్యం స్వాధీనం

దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఇడమడక తనిఖీ కేంద్రం వద్ద ఆదివారం తెలంగాణకు చెందిన 11లీటర్లు మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. హైదరాబాద్ నుండి వస్తున్నప్రైవేట్ ట్రావెల్స్‌ను తనిఖీ చేయగా సిద్ధవటంకు చెందిన ఒకరు, చిత్తూరు జిల్లాకు చెందిన ఒకరి వద్ద 11లీటర్ల మద్యం ఉండగా వారిపై కేసు నమోదు చేసి వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిద్దరిపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాణి తిరుమన దేవి డిగ్రీ కళాశాలలో క్షయ వ్యాధిపై అవగాహన




ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త: స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ పి. చంద్రశేఖర్‌రెడ్డిఆధ్వర్యంలోనిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ టిబి ఉప కేంద్రం షేక్ హుస్సేన్‌బాష, ఎస్ గంగా శ్రీదేవి, క్షయ వ్యాధి గురించి విద్యార్థిని విద్యార్థులకు పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డిమాట్లాడుతూ క్షయ వ్యాధి నిశ్శబ్దంగా విస్తరిస్తున్న ఒక భయంకరమైన వ్యాధి అని, ప్రపంచంలోనే క్షయ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా ఉండే దేశాల్లో భారతదేశం ఒకటని రోజూ దేశంలో వెయ్యి మంది క్షయ వ్యాధితోచనిపోతున్నారని, కావునఅందరూఈవ్యాధిపట్లఅవగాహణకలిగి ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తరుణ్ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### జెయస్‌యస్ బ్రహ్మానంద ఆచారిని ఘనంగా సత్కరించిన ఎన్‌జీవో సంస్థ సభ్యులు



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త: జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెయస్‌యస్ బ్రహ్మానంద చారి ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, మే ఐ హెల్ప్ యూఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ఆశ్రమం నిర్వాహకులు మరియు వృద్ధుల సమక్షంలో బ్రహ్మానంద చారికి ఘనంగా సన్మానించారు. మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరెలక్ష్మన్ రావు మాట్లాడుతూ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంచడం అయితేనేమి, పక్షులకు నీటిని అందించడం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న బ్రహ్మానంద చారిని సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని, అలాగేఇప్పటికే 1000ప్రోగ్రామ్స్ పూర్తి చేసుకున్న సంధబ్బంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శిబ్యాల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన సిఐ సుధాకర్‌రెడ్డి



రాయచోటి, మార్చి 24, ప్రభాత వార్త : మండల పరిధిలోని శిబ్యాల గ్రామంలో ఆదివారం అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామంలోని పరిస్థితులను తెలుసుకొని గ్రామస్తులకు చట్టంపై అవగాహన కల్పించి ఒక వ్యక్తిపై కేసు నమోదు అయితే జరిగే నష్టాలను వారికి వివరించి ఎలాంటి నేరాలకు పాల్పడరాదని సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య తలెత్తితే పోలీసు వారిని సంప్రదించి సమస్యను శాంతీయుతంగా పరిష్కరించుకోవాల్సిందిగా గ్రామస్తులను కోరారు.

## కాంట్రాక్టు ఉద్యోగులకు మోసగించిన సిఎం



మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త : కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేసే విషయంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చి తప్పాడని ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమలతెలిపారు. కాంట్రాక్టుఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయడానికి అనర్హులు అయితే వాళ్ళచేత పనులు ఎందుకు చేయిస్తున్నారని తెలిపారు. అన్ని అర్హతలు ఉన్నా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయడానికి అభ్యంతరం ఏమో తెలియడం లేదన్నారు. వారికి రావాల్సిన బకాయిలు కూడా సకాలానికి ఇవ్వకుండా మోసం చేస్తున్నారని తెలిపారు.

## కోఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు మహాజనసభ సమావేశం



మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త : పట్టణంలోని కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు ఆదివారం ప్రధాన కార్యాలయంలో ఆదివారం మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోఆపరేటీవ్ ఆసిస్టెంట్ రిజిస్టార్ ఎం. శ్యామ్‌ప్రఖాష్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్లు జయచంద్రనాయుడు, రవిచంద్రారెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో కవాతు నిర్వహించిన పారా మిలిటరి



మదనపల్లెక్రైం, మార్చి 24 ప్రభాతవార్త : పట్టణంలోని ఆదివారం సాయంత్రం కేంద్ర పారా మిలిటరీ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. స్థానిక నిమ్మనపల్లె రోడ్డు నుంచి టౌన్‌బ్యాంకు, వారపుసంతవరకుడిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి ఆదేశాలతోసిఐయువరాజ్, ఎస్ఐ వెంకటసుబ్బయ్య, స్టేషన్ సిబ్బందితో కలసి కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నిలక్లో ప్రజలుతమఓటుహక్కును వినియోగించుకోవడానికి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు కవాతు ప్రదర్శించినట్లు తెలిపారు. గొడవలుజరగకుండాకేంద్ర బలగాలు అప్రమత్తంగా ఉంటాయని సిఐ, ఎస్ఐలు తెలిపారు.

## ఘనంగా చంద్రశేఖర్‌స్వామి కళ్యాణోత్సవం

రామసముద్రం, మార్చి 24 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని దిగువపేటలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న చంద్రశేఖర్‌స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కన్నుల పండగగా జరిగింది. స్వామివారి కళ్యాణోత్సవం తిలకించ డానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులుతండోపతండాలుగాఉదయంఆలయ అర్చకులు బాలస్వామి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషాలంకరణ చేశారు. 25న సోమవారం రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనకు పరిశ్రమల ఏర్పాటు

### - చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి వేంపల్లె వాసులు



వేంపల్లె, మార్చి 24, ప్రభాతవార్త ః టీడీపీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వేంపల్లె ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలోని ఉండవల్లిలో ఆదివారం చంద్రబాబునాయుడు సమక్షంలో వేంపల్లెకు చెందిన పలువురు టీడీపీలో చేరారు. వేంపల్లెకు చెందిన సీనియర్ నాయకుడు సింగారెడ్డిజయరామిరెడ్డి అనుచరులు, చక్రాయపేట మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ అనుచరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మైనార్టి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, రైతువిభాగంఅధ్యక్షుడుబాలస్వామిరెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గోటూరు నాగభూషణం, రామాంజనేయరెడ్డి, షరీఫ్, పి.వి. రమణ, రామసుబ్బారెడ్డి, తుపాకుల చంద్ర, యల్లయ్య, పురుషోత్తంరెడ్డి, వెంకటేష్, యాసిన్, తదితరులు ఉన్నారు.

## క్షయవ్యాధి గ్రస్తులను ఆదిరిద్దాం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 24, ప్రభాతవార్త: క్షయ వ్యాధి గ్రస్తులను వెనువేయకువడా ఆదరించాని ఏంఓటిసి వైద్యధికారి డాక్టర్ సిద్దయ్య పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక మూడురోడ్ల కూడలిలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో ఏరియా సూపర్నెంట్ డాక్టర్ నీలోఫర్దేగం, మలేరియా సభోయూనిట్ ఆఫీసర్ వై ప్రసాదుయాదవ్. టిబి సూపర్వైజర్ హరి, మణి, ఏఎన్ఎంలు జవహర్. పుష్పవతి, ఏఎస్ఎప్ సనీల్, ఆశావర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్‌పోస్టులో పటిష్టంగా తనిఖీలు చేయండి

### డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి



రామసముద్రం, మార్చి 24 ప్రభాతవార్త : రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీ పటిష్టంగా నిర్వహించాలని డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రామసముద్రం మండలం కర్నాటక సరిహద్దు ప్రాంతంలోని అనప్పల్లె, కొత్తూరు, కురిజల చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటక నుంచి వచ్చే ప్రతి వాహానాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వాహనాల్లో మద్యం, నగదు, ఇతరవస్తువులు ఎవైనా ఎన్నికల నిర్వహణకు తరలిస్తుంటే వాటిని అక్కడిక్కడే సీజ్ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. చెక్‌పోస్టుల తనిఖీల నిర్వహన సక్రమంగా ఉంటే అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టవచ్చునన్నారు. ఎన్నికల కోడ్ నియమావళిని ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు. ఎస్ఐలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఐ సద్గురుడు, ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది కలరు.

## క్షయవ్యాధి నిర్మూళనే లక్ష్యం

### జిల్లా ఆసుపత్రి నర్సింగ్, సిబ్బంది



మదనపల్లెక్రైం, మార్చి 24 ప్రభాతవార్త : పట్టణంలో క్షయవ్యాధి నిర్మూళనే లక్ష్యమంటూ ప్రపంచ కక్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జనరల్ ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది, టిబి విభాగం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. జనరల్ ఆసుపత్రి అవ్యవసర విభాగం నుంచి బెంగుళూరు బస్టాండు వరకు ఈ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్లు శ్రీధర్, శ్రీలక్ష్మికళ, సందీప్‌లు మాట్లాడుతూ ర్యాలీలో భాగంగా టిబి లక్షణలు, దాని నివారణ మార్గాలని ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. 1882 మార్చి 24న జర్మనీ దేశస్తులు రాబర్ట్ కోచ్‌మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసెస్ అనే క్రిమిచే టీబి వ్యాపిస్తుందని గుర్తించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ప్రపంచ టిబి దిన్సోవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ ర్యాలీలో హెడ్‌నర్స్ క్రిష్ణకుమారి, జనరల్ ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, టిబి విభాగం సిబ్బంది ప్రబాకర్, దయాలస్, శాంతి, సుశీల, తరుణ్, ఏఆర్‌టి సిబ్బంది పురుషోత్తం, లీలా, భరత్, జనచేత సిబ్బంది పాల్గొన్నారు.

## నారా హమారా..నల్లారి హమారా

### వైదేహి మెడికల్ కళాశాల విద్యార్థులు



పీలేరు, మార్చి 24 ప్రభాతవార్త : పీలేరు నియోజకవర్గానికి చెందిన సాఫ్ట్‌వేర్, ఐటి కంపెనీల్లో బెంగుళూరులో పనిచేసే యువకులు నారా హమారా, నల్లారి హమారా అంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారికిషోం కుమార్‌రెడ్డినిముఖ్య అతిధిగా ఆహ్వానం పలికారు. ముందుగా నల్లారఇ కిషోర్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. నల్లారి బెంగళూరు పర్యటనలో పాల్గొని మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేన్ సాఫ్ట్‌వేర్ వంటి రంగాలు మరిన్ని నెలకొల్పవచ్చునన్నారు. ఫిబ్రవరి 11న 500మందితో మొహమ్మద్‌రఫి, మొహమ్మద్‌షపి, తిరుమలేష్, ఖాదర్, గురు, నరేష్, శ్రీనాథ్‌లు బెంగుళూరులో ఓ మహోత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో నియోజకవర్గంలోని రెండు సమస్యలపై పరిష్కారం చేశారు. కలకడ మండలం కోన గ్రామం జడ్పిహైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులు మద్యాహ్నం భోజనంకు రేకులషెడ్డు వేయాలని తెలపగా స్పందించిన రఫి, షఫీ అండ్ టీమ్ జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ అభ్యర్తి కిషోర్‌కుమార్‌రెడ్డి సొంత నిధులతో రెండులక్షల చెక్కును అందించారు. వెంటనే రేకులషెడ్డు నిర్మించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి భావితరాల వారికి అండగా ఉన్న తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికల్లోగెలిపించుకోవాలనిహమారా నారా. .హమారా నల్లారి అన్న నినాదంతోఎన్నికల్లో ముఖ్యమంత్రిగి చంద్రబాబు నాయుడు, నల్లారికిషోర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మోజార్టీతో గెలిపించుకోవాలని బెంగుళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కోరారు.

## మోహిణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు



బద్వేలు అర్బన్ , మార్చి 24 ప్రభాతవార్త : బద్వేలు మండల పరిధిలోని లక్ష్మిపాళెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మెంటా అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు మోహని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గరుడ వాహనంపై శ్రీవారిని ఊరేగించారు.

బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ: లక్ష్మిపాళెంలో గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేవ్వర స్వామి వార్షికోత్సవాలలో భాగం ఆదివారం ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, యువ నాయకులు ఆదిత్య రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్, సాయిక్రిష్ణ, జడ్పీటీసీ వంకెల పోలిరెడ్డి, పెద్ద పోలిరెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణరెడ్డి, బూదవాడ రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కుప్పాల రమణ, క్రిష్ణారెడ్డి తో పాటు పలువురు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మెంటా అశోక్‌కుమార్, ఈవో శివయ్య, మరియు హర్షబాబుతో పాటు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి వస్త్రంతో సత్కరించి ప్రత్యేక ప్రసాదాలు అందించారు.

## ఘనంగా మట్టల ఆదివారం ఆరాధన



బద్వేలు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త : పట్టణంలోని సీఎస్ఐ చర్చి ఆవరణలో ఆదివారం మట్టల ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సంఘ కాపరి డీనరీ చైర్మన్ రె. ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ యూదుల రాజుగా యేసు క్రీస్తు ప్రభువు భూ లోకపు రాజుగా రాజ్యస్థాపన చేసినందుకు జ్ఞాపకముగా ఈ కార్యక్రమం నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఆరాధనలో పాల్గొన్న సంఘ సభ్యులందరూ దావీదు కుమారునికి జయము అంటూ కీర్తనలు ఆలపించారు. అనంతరం గుడి ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ప్రెస్బిటర్, స్వరాజ్ జీవన్ బాబు, గొడ్డీటీ ఎడ్వర్ట్, ట్రెజరర్ మూరతోటి సునీల్‌కుమార్, యూత్ కౌన్సిల్ మెంబర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ గెలుపుకోసం కృషి చేయండి



పులివెందుల, మార్చి 24, ప్రభాతవార్త ః వైఎస్ఆర్‌సీపీ గెలుపుకోసం, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేయాలని వైఎస్ఆర్‌సీపీ నాయకుడు ఎస్. వి. సతీష్‌రెడ్డి అన్నారు. వేముల మండలంలోని నారేపల్లెలో ఆదివారం భైరవేశ్వరస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ఓబుళరెడ్డి, నరసింహారెడ్డి, నాగెళ్ల చంద్రారెడ్డిలు టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీలోకి చేరారు. వీరికి ఎస్‌వి సతీష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి వైఎస్ఆర్‌సీపీలో ఆహ్వానించారు. అదే గ్రామానికి చెందిన భైరవేశ్వరస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, సుంకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మురళిమోహన్‌రెడ్డి, శివగంగిరెడ్డి, వెంకట కృష్ణారెడ్డితో పాటు అనుచర వర్గం, పలు కుటుంబాలు వైఎస్ఆర్‌సీపీ కండువాలు ధరించారు.

## అటవీ ప్రాంతంలోని బేస్ క్యాంపుల పరిశీలన

### అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి

సిద్దవటం, మార్చి 24, ప్రభాతవార్త: అటవీ శాఖ ప్రాంతంలోని రోల్లపోటు బేస్ క్యాంపును అలాగే పంచలింగాల వద్ద సీసీ కెమరాలను ఆదివారం ఫరెస్ట్ ప్రన్సిపల్ చీఫ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి సి సి ఎఫ్ రామకృష్ణ డిఎఫ్ఓ నాగార్జున్ రెడ్డి ఆదివారం పరిశీలించారు అలాగే అడవిలోని ఎర్రచందనం మొక్కలను పరిశీలించారు అలాగే అడవి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సిద్దవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు అటవీ సిబ్బంది దీపిక హెమావతి పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

ముద్దనూరు, మార్చి 24, ప్రభాతవార్త: ముద్దనూరు-జమ్మలమడుగు రోడ్డులో చెరువు కట్ట సమీపంలో కంపచెట్లలో ఆదివారం నాడు ఐదుగురు జూదం ఆడుతున్నట్లు సీఐ దస్తగిరికి సమాచారం రాగా సీఐ ఆదేశాల మేరకు తమతోటిసిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. వారి వద్ద నుండి 52పేట ముక్కలు, 6500నగదు స్వాధీనం పరుచుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో ఆదివారం నాడు శివాలయ సమీపంలోఓ పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2200 రూపాయలు స్వాధీనంపరుచుకున్నట్లు ఎస్ మైనుద్దీన్ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## క్షయ వ్యాధిపై అవగాహణ ర్యాలీ



ఖాజీపేట, మార్చి 24, ప్రభాతవార్త: ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆదివారం జాతీయ క్షయ వ్యాధి నిర్మూణల కార్యక్రమం, ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం "యస్ వుయ్ విల్ ఎండ్ టీ.బీ" 2024 థీమ్ పైనక్షయ వ్యాధిపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదిన జరుపుకోవడం జరుగుతుందని, రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త మైకోబాక్ట్రిమ్ ట్యూబర్ కలసిస్ అనే క్రిమి కనుగొన్నాడు. అనంతరం వైద్య బృదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారులు డాక్టర్ ఎస్. ముబీన్, ఆరోగ్య విస్తరణ అధికారిబి. నాగభూషనం, ఆశ నోడల్ ఆఫీసర్ ఈ. అరుణకుమారి, సూపర్‌వైజర్ శోభన్‌బాబు ఆధ్వర్యంలో సీహెచ్‌ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో 20 గొర్రెలు మృతి



దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఇడమడక గ్రామం వద్ద కడప-కర్నూలు జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20గొర్రెలు మృతి చెందాయి. బాల పెద్దన్న అనే వ్యక్తికి చెందిన గొర్రెలు పొలంలోమేపుకునేందుకు రోడ్డు దాటుతుండగా అతి వేగంగా కారు వచ్చిఢీకొంది. దీంతో 20గొర్రెలు, పొట్టేళ్లు అక్కడికక్కడే మృతిచెందాయి. కారు యజమాని గొర్రెలు మేపుకునే బాల పెద్దన్నకు నష్ట పరిహారం చెల్లించారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ

### : వాహనదారులు నిబంధనలు పాటించకపోతే జరిమానా విధిస్తాం

### : అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ



బద్వేలు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త : బద్వేలు పట్టణంలోని అర్బన్ ఎస్ఐ సత్యానారాయణ పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారం పలు ప్రధాన రహదారులలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబందించిన పత్రాలను , డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ పరిశీలించి తగిన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన తనిఖీలలో ఎవరైనా అక్రమ మద్యం, అధిక మొత్తం ధనాన్ని తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. అనంతరం 15 వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు.

## సాధారణ విద్యపై సర్వే

బద్వేలు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త : వీరారెడ్డి కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా ఆదివారం మడకలవారిపల్లెలో 50 మంది వాలంటీర్లతో సర్వే నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు అడిగే ప్రశ్నలకు గ్రామస్థులు సరైన సమాధానాలు ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగా అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధి లేని యువత అనే అంశంపై జరిగిన ఈ సర్వేలో గ్రామస్థులు సహకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త మహేష్, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఈశ్వరిదేవి ఆలయంలో వేలంపాట

బ్రహ్మంగారిమఠం ,మార్చి 24 ప్రభాతవార్త : జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి అమ్మవారి సన్నిధిలో ఏడాదిపాటుమరుగుదొడ్లనిర్వహణరుసుము వసూలు చేసుకునే హక్కునకు గాను అమ్మవారి చీరల వసూలు చేసుకునే హక్కునకు 26-03-2024 మంగళవారం మధ్యా హ్నం 3గంటకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పీఠాధిపతి శ్రీ వీరశి కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి జగన్‌మోహనరెడ్డి తెలిపారు. ఈ వేలంపాట దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వులకు లోబడి జరుగుతుందన్నారు. వేలం కాలపరిమితి 01-04-2024 నుంచి 31-03-2025 వరకు మాత్రమే పరిమితి ఉంటుందన్నారు.

## కువైట్‌లో గుండాపురం వాసి మృతి

బ్రహ్మంగారిమఠం ,మార్చి 24 ప్రభాతవార్త : మండలంలోని గుండాపురం గ్రామానికి చెందిన బిజివేముల రామచంద్రారెడ్డి (47) కువైట్‌లో మృత్యువాత పడ్డాడు. బ్రతుకు దెరువుకోసం 2023 అక్టోబర్‌లో కువైట్‌కు భవన కార్మికునిగా పనులు చేసుకుంటుండేవాడు. మృతి చెందిన రామచంద్రారెడ్డికి భార్య , ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. బంధువులు, మిత్రుల సహాయంతో మృతదేహాన్ని గుండాపురంలోని స్వగ్రామానికితీసుకువచ్చిఅంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబపెద్ద మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని కావున ప్రభుత్వం వారు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 24, ప్రభాతవార్త: మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. జాతరను మురిపించేలా భక్తులు గంగమ్మ జాతరకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఆదివారం రెండవ వారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీంద్ర రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడును ఘనంగా సన్మానించిన మన ప్రజాసేవాసమితి



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త: విజయవాడలోని ఉండవల్లిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగృహంలో టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శివీఎస్ ముక్తియార్ ఆధ్వర్యంలో మన ప్రజాసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, ఉపాధ్యక్షులు బీటెక్ బాష కలిసి చంద్రబాబు నాయుడును ఘనంగ సన్మానించారు. ఈ సంధర్భంగా ఎండీ అయూబ్ ఖాన్మాట్లాడుతూ అధికారం వచ్చిన వెంటనే టిడిపి కార్యకర్తలకు సముచిత స్థానం ఇవ్వాలని అలాగే నామినేటెడ్ పదువులను వెంటనే ప్రకటించాలని మైనార్టీలకు మైనార్టీల హక్కులను భంగం వాటిల్లకుండా భరోసా కల్పించాలనివినతిపత్రం అందించారు. అందుకు స్పందించిన చంద్రబాబు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సంఘం సేవా యూట్యూబ్ ఛానల ద్వారా విశేష సేవలందించిన మన ప్రజాసేవామితి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కూడ రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ చైర్మెన్‌గా తప్పకుండా అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మన ప్రజాసేవాసమితి సహాయ కార్యదర్శి రాజేంద్రకుమార్, సభ్యులు ఖాదర్‌బాష, షరీఫ్, డ్రైవర్ అంజిలు పాల్గొన్నారు.

# సుబ్బారావు కుటుంబానిది ప్రభుత్వ హత్యే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా

మదనపల్లెక్రైం, మార్చి 24 ప్రభాతవార్త :
చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబానిది ప్రభుత్వ హత్యేనంటూ కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా ఆరోపించారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాదవరానికి చెందిన సుబ్బారావు భార్య పద్మావతి, కుమార్తె వినయ్‌లు ఆత్మహత్య చేసుకొన్న విషయం తెలిసిందే. సుబ్బారావుకు చెందిన 3.10ఎకరాలు భూమిని అదే ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుడు కట్టా నారాయణ కబ్జా చేశాడు. ఆయనకు రెవెన్యూ అధికారులు సహకరించి ఫోర్జరీ సంతకాలతో నకిలీ డాక్యుమెంట్లుతో నారాయణకు అన్యాయం చేశారు. ఎక్కడికి వెళ్లిన వారికి అన్యాయం జరగడంతో ఆత్మహత్య చేసుకొంది. ఈ ముగ్గురి మరణంతో సుబ్బారావు రెండవ కుమార్తె నిత్య అనాధైంది. దీనిపై స్పందించిన షాజహాన్‌బాషా ఆదివారం స్థానిక విలేకర్ల సమావేశలో ఆయన మాట్లాడుతూ



చేనేత కార్మికుడు ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని స్పష్టంగా కనపడుతోందన్నారు. అరాచక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ చినబాబు, ఆర్‌జె.వెంకటేష్, ఎస్‌ఎ.మస్తాన్, షంషీర్, నాగూర్‌ల్లీ, జంగాల శివరాం, దారం అనిత, రామాంజనేయులు, మైఫోర్స్ మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిల రక్షణ కోసం చంద్రబాబును సిఎం చేసుకోవాలి

**జగన్‌పాలన బిసిలకు మరణశాసనం**
**భూరక్షణ చట్టంతోనే ఆత్మహత్యలు**
**తంబళ్లపల్లె ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి**



మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :
ఏపిలో గత ఐదేళ్ళ వైసిపి పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మరణశాసనంగా నిలిచి రాష్ట్రం అభివృద్దిలో 20ఏళ్ళ తిరోగమన వైపు నడుస్తొందని తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌పాలన ప్రజా వేధిక కూల్చివేతతో ప్రారంభమై గత టిడిపి పాలనలో అభివృద్దివైపు నడుస్తున్న రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి రాజ్యాంగ వ్యవస్థలను సర్వనాశనం చేసిన ఘనత మూట కట్టుకొన్నట్లు విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాను తరిమి కొట్టాలని సూచించారు. భూరక్షణ చట్టంతోనే ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. బిసిలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని నేడు బిసిల మాన, ప్రాణాలతో చెలగాటుమాడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలే వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించి రాజకీయ సమాది చేయడం ఖాయమన్నారు. బిసిలకు వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్ళ పాలనలో చేసింది ఏమీ లేదన్నారు. బిసిలపై వైకాపా నాయకులు చేస్తున్న మారణహోమం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన భూహక్కు చట్టం ద్వారా చేసిన హహత్యలు కాదా అన్నారు. భవిష్యత్తులో ప్రజల ఆస్తి హక్కు పౌరుల భూ హక్కులను కాపాడే తెలుగుదేశం పనార్టీని గెలిపించుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్తల కలిసి రావాలని సూచించారు.

# నంగనూరు పల్లెలో 50కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు ప్రజలు తనను పోటీ చేయాలని సర్వేల ద్వారా కోరుకున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నంగనూరుపల్లెగ్రామం నుండి నగేష్ ఆధ్వర్యంలో 50కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సంధర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాపురం గురివిరెడ్డి, చౌటపల్లి లక్ష్మిరెడ్డి, బాలుడు, సోములవారిపల్లె సాంబ శివుడు,స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్ ప్రభుత్వం డ్రగ్ మాఫియా, భూ మాఫియాలను పెంచి పోషిస్తుంది

### - వైసిపికి కాలం చెల్లింది - టిడిపికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



రాయచోటిటౌన్, మార్చి 24, ప్రభాత వార్త :
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ల్యాండ్ సాండ్ మైనింగ్ డ్రగ్ మాఫియాలను పెంచి పోషిస్తుందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎస్‌ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ నెంబర్ వన్ స్థానంలో ఉండగా జగన్‌రెడ్డి ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ రవాణాలో నెంబర్ వన్ స్థానానికి చేర్చాడని ఆరోపించారు. విశాఖను రాష్ట్ర రాజధానిగా చేస్తానని చెప్పి డ్రగ్ క్యాటిటల్‌గా మార్చాడు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్ల ప్రజలు ప్రాణాలతో చెలగాటమడారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం జనాకర్షణ పథకాలు చేపట్టి శాశ్వత చేపట్టకపోవడం, ప్రాజెక్టులు, చెరువులు, చెక్‌డ్యాంలు, రోడ్లు, డ్రైనేజీలు చేపట్టలేదని, అన్ని విధాల రాష్ట్రం వెనుకబడిపోయిందని ఆయన తెలిపారు. మరోసారి జగన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ప్రతి ఇంటికి డ్రగ్స్‌ను సరఫరా చేస్తారని, రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. మద్యంతోనే చాలా మంది ఆసుపత్రిపాలై మృతి చెందుతుంటే ఈ మద్యకాలంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ ఎక్కువైపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలు త్వరలో జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, నియోజకవర్గంలో ఎక్కడికివెళ్లినా తెలుగుదేశం పార్టీ ప్రభంజనం ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం చేసింది శూన్యమని, స్వచ్ఛంధంగా ప్రజలు తెలుగుదేశం పార్టీకి సంఘీభావం తెలుపుతూ గెలిపిస్తారని భరోసా ఇస్తున్నట్లు రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గం ప్రజలు పెద్ద మనుసుతో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలన్నారు. తాను ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# రైల్వే కోడూరు జనసేన అభ్యర్థిగా డాక్టర్ భాస్కర్ రావు



రాజంపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త
రైల్వే కోడూరు జనసేన పార్టీ అభ్యర్థిగా డాక్టర్ యనమల భాస్కరరావును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఆదివారం అధికారికంగా ప్రకటన వెలువడింది. రైల్వే కోడూరు సీట్లు జనసేనకు ఇవ్వడం వ్యూహాత్మకంగా జరిగిందని తెలుస్తోంది. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశించినా వర్గ రాజకీయాలతో నియోజకవర్గ నేతలు ఎక్కడ పార్టీ విజయవకాశాలను గండి కొడతారో అన్న ఆందోళన అధిష్టానానికి ఉంది. గత ఎన్నికల్లో కూడా ఇదే విధంగా ఇరువురు నేతలు ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు పనిచేసి పార్టీ పరాజయానికి కారకులయ్యారు. ప్రస్తుతం కూడా ఇన్చార్జిగా విశ్వనాథ నాయుడు ను పక్కనపెట్టి రూపానంద్ రెడ్డికి అవకాశం కల్పించారు. దీనికి తోడు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ జనసేనకు సీటు కేటాయించేందుకు అవకాశం లేకుండా పోయింది. దీనికి తోడు రాష్ట్రంలోనే జనసేనకు బాగా ఓట్లు వచ్చిన నియోజకవర్గంలో రైల్వే కోడూరు ఒకటి. అందువల్ల రాజంపేట లేదా రైల్వే కోడూరు ఇవ్వాలని ఆ పార్టీ అధినాయకత్వం చంద్రబాబును కోరింది. రాజంపేట ఇచ్చేందుకు చంద్రబాబు విముఖత వ్యక్తం చేశారు. ఫలితంగా రైల్వే కోడూరు మిగిలింది. ముఖ్యంగా ప్రస్తుతం జనసేన ప్రకటించిన అభ్యర్థి డాక్టర్ యనమల భాస్కరరావు ఉన్నత విద్యావంతుడు. పెనగలూరు మండలం మండలం యన్ ఆర్ పురం గ్రామానికి చెందిన వ్యక్తి .ఒక దశలో భాస్కర్ రావు అభ్యర్థిత్వాన్ని పార్టీ పరిశీలించింది. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే కొరముట్లను మార్చేందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడం, రైల్వే కోడూరు స్థానం జనసేనకు కేటాయిస్తారని స్పష్టం కావడంతో భాస్కర్ రావు ఆ పార్టీ అధినేత అధినాయకత్వాన్ని సంప్రదించారు. చర్చల అనంతరం భాస్కరరావు అభ్యర్థిత్వానికి జనసేనాని పవన్ కళ్యాణ్ పచ్చ జెండా ఊపారు . రైల్వేకోడూరు నియోజకవర్గం లో వైసిపికి పెనగలూరు మండలంలో వచ్చే మెజారిటీ విజయానికి కీలకంగా మారింది. పెనగలూరు మండలం నుంచి అభ్యర్థి అయితే పార్టీ కి అనుకూలంగా ఉంటుందని ఉద్దేశంతోనే జనసేన నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త అభ్యర్థి కావడం వల్ల రైల్వే కోడూరు నియోజకవర్గంలో క్రియాశీలక నేతలైన మాజీ ఎమ్మెల్సీ చంగల్ రాయుడు, ప్రస్తుత అసెంబ్లీ ఇంచార్జి రూపానంద రెడ్డి, మాజీ ఇంచార్జ్ విశ్వనాథ నాయుడు లు కలిసి పని చేసే పరిస్థితి ఏర్పడనుంది. జనసేన శ్రేణులు కూడా పని చేస్తే రైల్వేకోడూరులో పార్టీ జెండా ఎగురవేయవచ్చని పార్టీ అధినాయకత్వం ధీమా వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

### సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య పై

# విచారణకు నేడు టిడిపి కమిటీ రాక



పార్టీ బాధ్యత తీసుకుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహా రెడ్డి, బిసి పాలఏకిలి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, సిద్ధవటం మండల పార్టీ అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ, క్లస్టర్ ఇంచార్జిలు పుత్తా రామచంద్రయ్య, అద్దేపల్లి ప్రతాప్ రాజు, కొల్లి వెంకటరమణ నాయుడు, దారపునేనిదశరథ రామానాయుడు, పసుపులేటి దుర్గాప్రవీణ్, బిసి పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ఆలూరు వెంకటసుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంనగర్ నరసింహ, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు ఇంకా అన్ని మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### ఘనంగా ముగిపిన

# వీరబల్లి గంగమ్మ జాతర

**ఆకట్టుకున్న తోలుబొమ్మలాట**
**జై గంగమ్మ తల్లి అంటూ పురవీధుల్లో తిరిగిన డిజె**



వీరబల్లి, మార్చి24, ప్రభాత వార్త
మండల కేంద్రంలో మండవ్యనది సమీపం లో వెలసిన వీరబల్లి గంగమ్మ జాతర ఆది వారం నాటితో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమములో భాగం గా శనివారం ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించడం జరిగిం ది. అదేరోజు రాత్రి గంగమ్మ గుడి దగ్గర హాజరైన భక్తులకు, ప్రజలకు, స్థానిక వైసిపి యువనాయకుడు మధన్ రెడ్డి అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. అంతేగాక స్థానిక టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి భక్తుల కలక్షేపం కోసం తోలుబొమ్మలాట ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల నుండి జనం తండోపతండాలుగా తరలి వచ్చారు.

# ఎన్నికల్లో ఓటును బహిష్కరణ చేస్తాం

**వాల్మీకులకు అన్ని పార్టీలు అన్నాయం చేశాయి**
**ఏపి వాల్మీకి జేఏసి చైర్మెన్ పొదల నరసింహులు వెల్లడి**



మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ జేసి కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మదనపల్లెలోని సిఎస్‌ఐ కమ్యూనిటి హాలులో ఆదివారం జేఏసి చైర్మెన్ పొదల నరసింహులు ఆధ్వర్యంలోశంఖారావసభను నిర్వహించారు.మానవ సమాజ ఆవిర్భావం నుంచి ఆదివాసులుగా బ్రిటీష్‌కాలం నుంచి స్వాతంత్ర్యం ఆవిర్భావం వరకు వాల్మీకి బోయలు గిరిజనులుగా కొనసాగారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసినపుడుర పట్టించుకోకపోవడమే 2019లో ఓటమి చెందారన్నారు. గత ఏడాది క్రితం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపి చేతులు దులుపుకొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిబోయ జేఏసి కమిటీ గౌరవాధ్యక్షులు సుదర్శన్‌బాబు, కోచైర్మెన్ ముత్తరాశి హరిక్రిష్ణ, మేకల విజయమోమన్, చీకలబైలు సర్పంచ్ ప్రభాకర్, భాగ్యమ్మ, గౌరమ్మ, గోవిందు, నారాయణ, క్రిష్ణప్ప, చావిడి కిట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం


### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

### నిత్యావసర సేవలందించే 33 విభాగాల వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు సదుపాయం

కడప, కడప, మార్చి 24 ప్రభాతవార్త
సార్వత్రిక ఎన్నికలు -2024 కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే 33 నిత్యావసర సేవలు (Essential Services) అందించే శాఖలకు చెందిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వివిధ విభాగాల్లో విధుల్లో ఉంటూ పోలింగ్ రో జు ఓటు వేయలేని 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని, ఈ అవకాశాన్ని అర్హులైన ఆయా విభాగాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో రాష్ట్రంలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అర్హతవున్న విభాగాల వివరాలను వెల్లడించింది. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఫారం 12 డి లను అందుబాటులో ఉంచాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొందన్నారు. ఇందుకోసం జిల్లాలో ఒక నోడల్ అధికారిని కేటాయించడం జరిగిందన్నారు. సదరు నోడల్ అధికారి సంబంధిత ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తెలియజేస్తారన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిన విభాగాలు...

1. మెట్రో
2. రైల్వే రవాణా (ప్రయాణికులు, సరుకు రవాణా) సేవలు
3. పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ పొందిన మీడియా వ్యక్తులు.
4. విద్యుత్ శాఖ
5. బీఎస్ఎన్ఎల్
6. పోస్టల్ టెలిగ్రామ్
7. దూరదర్శన్
8. ఆలిండియా రేడియో
9. రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కో.ఆపరేటివ్ సొసైటీలు
10. ఆరోగ్య శాఖ
11. ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్
12. విమానయానం
13. రోడ్డు రవాణా సంస్థ
14. అగ్నిమాపక సేవలు
15. ట్రాఫిక్ పోలీస్
16. అంబులెన్స్ సేవలు
17. షిప్పింగ్
18. ఫైర్ ఫోర్స్
19. జైళ్లు
20. ఎక్సైజ్ శాఖ
21. వాటర్ ఆథారిటీ
22. ట్రెజరీ సర్వీస్
23. అటవీశాఖ
24. సమాచార, ప్రజాసంబంధాల శాఖ
25. పోలీసు
26. పౌర రక్షణ- హోంగార్డులు
27. ఆహార పౌర సరఫరాలు - వినియోగదారుల వ్యవహారాలు
28. ఎనర్జీ (పవర్)
29. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా
30. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో
31. డిపార్ట్మెంట్ ఆఫ్ పీడబ్ల్యూడి
32. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్
33. విపత్తు నిర్వహణ




# కోడ్ ఉల్లంఘనపై కొరడా..!!

**ఇప్పటి వరకు అందిన మొత్తం ఫిర్యాదులు :**

**194ఇప్పటి వరకు పరిష్కరించిన మొత్తం ఫిర్యాదులు : 193**

కడప, మార్చి 24 ప్రభాతవార్త : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 194 ఫిర్యాదులు అందగా.. అందులో 193 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వివిధ ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 24-03-2024 (ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా విడుదల అయిన ఫిర్యాదుల పరిష్కార నివేదిక మేరకు ఇప్పటి వరకు మొత్తం 194 ఫిర్యాదులు అందగా.. అందులో 193 ఫిర్యాదులకు పరిష్కారం అందగా ఒక్కటి ప్రోగ్రెస్ లో ఉంది. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 45 ప్రతికూల వార్తలు (ఫిర్యాదులు) అందగా.. 44 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 23 ఫిర్యాదులు అందగా.. 23 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్. జి.ఎస్.పి (1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది.ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 104 ఫిర్యాదులు అందగా 104 పరిష్కరించడం జరిగింది.సోషల్ మీడియా ద్వారా 7 ఫిర్యాదులు అందగా... 7 పరిష్కారమయ్యాయి. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయి.